07-10-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - బుద్ధిని అటూ-ఇటూ భ్రమింపజేసేందుకు బదులుగా తండ్రిని పైన ఇంటిలో స్మృతి చేయండి, దూరదూరాల వరకూ బుద్ధిని తీసుకువెళ్ళండి - దీనినే స్మృతి యాత్ర అని అంటారు"

ప్రశ్న:- ఏ పిల్లలైతే సత్యమైన హృదయముతో తండ్రిని స్మృతి చేస్తారో వారి గుర్తులు ఏమిటి?

జవాబు:- 1) సత్యమైన హృదయముతో స్మృతి చేసే పిల్లల ద్వారా ఎప్పుడూ ఎటువంటి వికర్మలు జరుగవు. వారి ద్వారా తండ్రిని నిందింపజేసే కర్మలు ఏవీ జరుగవు. వారి మ్యానర్స్ చాలా బాగుంటాయి. 2) వారు భోజనం చేసేటప్పుడు కూడా స్మృతిలో ఉంటారు. నిద్ర నుండి కూడా సమయానికి స్వతహాగానే మెలుకువ వస్తుంది. వారు చాలా సహనశీలురుగా, చాలా మధురముగా ఉంటారు. వారు తండ్రి నుండి ఏ విషయాన్నీ దాచిపెట్టరు.

పాట:- మా తీర్థము అతీతమైనది... (హమారే తీర్థ్ న్యారే హై...)

ఓం శాంతి. తండ్రి కూర్చొని పిల్లలకు అర్థం చేయిస్తారు, కొందరు నిరాకార తండ్రి అని భావిస్తారు, కొందరు సాకార తండ్రి అని భావిస్తారు, కొందరు తల్లి-తండ్రి అని భావిస్తారు. ఈ తల్లి-తండ్రి అర్థం చేయించినా కూడా తల్లి పేరు మరియు తండ్రి పేరు అవుతారు. ఒకవేళ నిరాకారుడు అర్థం చేయిస్తే నిరాకారుడు పేరు అవుతారు, సాకారుడు పేరు అవుతారు. కానీ ఇది అర్థం చేయించేవారు తండ్రి. దైహిక తీర్థ యాత్రలు మరియు ఆత్మిక తీర్థ యాత్రలు ఉన్నాయని పిల్లలైన మీకు మాత్రమే తెలుసు. ఆ దైహిక తీర్థ యాత్రలు అర్ధకల్పము ఉంటాయి. ఒకవేళ అవి జన్మ-జన్మాంతరాల నుండి కొనసాగుతూ వచ్చాయి అని చెప్తే - అవి ప్రారంభం నుండి కొనసాగుతూ వచ్చాయి అని, అనాది అని భావిస్తారు. కానీ అది వాస్తవం కాదు, అందుకే అర్ధకల్పం నుండి కొనసాగుతూ వచ్చాయి అని చెప్తారు. ఇప్పుడు తండ్రి వచ్చి ఈ తీర్థ యాత్రల రహస్యాన్ని అర్థం చేయించారు. మన్మనాభవ అనగా ఆత్మిక తీర్థ యాత్ర. తప్పకుండా ఆత్మలకే అర్థం చేయిస్తారు మరియు అర్థం చేయించేవారు పరమపిత. ఇంకెవ్వరూ అర్థం చేయించలేరు. ప్రతి ఒక్కరూ తమ-తమ ధర్మస్థాపకుల యొక్క తీర్థాలకు వెళ్తారు. ఇది కూడా అర్ధకల్పం యొక్క ఆచారము. అందరూ తీర్థ యాత్రలకు వెళ్తారు కానీ ఆ స్థానాలు ఎవరికీ సద్గతిని ఇవ్వలేవు. వారంతట వారే ఘుడియ-ఘుడియ తీర్థ యాత్రలకు వెళ్తూ ఉంటారు. అమరనాథ్, బద్రీనాథ్ వైపుకు ప్రతి సంవత్సరమూ తీర్థ యాత్రలు చేయడానికి వెళ్తారు మరియు నాలుగు ధామాలను చుట్టి వస్తారు. ఇప్పుడు ఈ ఆత్మిక తీర్థ యాత్ర గురించి కేవలం మీకు మాత్రమే తెలుసు. ఆత్మిక పరమపిత అర్థం చేయించారు - మన్మనాభవ, దైహిక తీర్థ యాత్రలన్నింటినీ వదిలేయండి, నన్ను స్మృతి చేయండి, అప్పుడు మీరు సత్యాతి-సత్యమైన స్వర్గములోకి వెళ్తారు. యాత్ర అనగా రావడము-వెళ్ళడము. అదైతే ఇప్పుడే జరుగుతుంది. సత్యయుగములో యాత్రలు ఉండవు. మీరు సదాకాలం కొరకు స్వర్గ ఆశ్రమములోకి వెళ్ళి కూర్చుంటారు. ఇక్కడైతే కేవలం ఆ పేరును పెడతారు. కానీ వాస్తవానికి స్వర్గ ఆశ్రమము ఇక్కడ ఉండదు. స్వర్గ ఆశ్రమమని సత్యయుగాన్ని అంటారు. నరకానికి ఈ పదాన్ని ఉపయోగించలేరు. నరకవాసులు నరకములోనే ఉంటారు, స్వర్గవాసులు స్వర్గములో ఉంటారు. ఇక్కడైతే స్థూలమైన ఆశ్రమాలకు వెళ్ళి మళ్ళీ తిరిగి వస్తారు. ఇదంతా అనంతమైన తండ్రి అర్థం చేయిస్తారు. వాస్తవానికి సత్యాతి-సత్యమైన అనంతమైన గురువు ఒక్కరే. అనంతమైన తండ్రి కూడా ఒక్కరే. ఆగాఖాన్ ను గురువు అని అంటారు, కానీ వారు గురువేమీ కాదు. వారు సద్గతిదాత అయితే కాదు కదా. ఒకవేళ వారు సద్గతిదాత అయినట్లయితే వారు స్వయం కూడా గతి-సద్గతిలోకి వెళ్ళి ఉండేవారు. వారిని గురువు అని అనరు. కేవలం పేరు అలా పెట్టారు. సిక్కులు సద్గురువు అకాల్ అని అంటారు. వాస్తవానికి సత్ శ్రీ అకాల్ ఒక్క పరమాత్మయే. వారినే సద్గురువు అని కూడా అంటారు. వారే సద్గతిని ఇచ్చేవారు. ఇస్లాములు, బౌద్ధులు మరియు బ్రహ్మ మొదలైనవారు సద్గతిని ఇవ్వలేరు. గురు బ్రహ్మ, గురు విష్ణు అని అంటారు. ఇప్పుడు గురువు అని బ్రహ్మను అనవచ్చు కానీ గురు విష్ణు లేక గురు శంకర అనేది ఉండదు. గురు బ్రహ్మ అన్న పేరు తప్పకుండా ఉంది. కానీ గురువు అయిన బ్రహ్మకు కూడా గురువు ఉంటారు కదా. సత్ శ్రీ అకాల్ (సత్యమైనవారు, శ్రేష్ఠమైనవారు, అకాలమూర్తి), వీరికైతే గురువు ఎవ్వరూ లేరు. వారు ఒక్కరే సద్గురువు. వారొక్కరు తప్ప, వేరే గురువులు లేక తత్వవేత్తలు లేక ఆత్మిక జ్ఞానాన్ని ఇచ్చేవారు ఇంకెవ్వరూ లేరు. బుద్ధుడు మొదలైనవారైతే తమ వెంట అందరినీ తీసుకువస్తారు. వారు రజో-తమోలలోకి రావాల్సిందే. వారేమీ సద్గతినిచ్చేందుకు రారు. సద్గతిదాత అన్న పేరు ఒక్కరికే వర్తిస్తుంది, వారినే మళ్ళీ సర్వవ్యాపి అని అంటారు. మరి గురువును ఆశ్రయించవలసిన అవసరం ఏముంది? నేనూ గురువునే, నీవూ గురువువే, నేనూ శివుడినే, నీవూ శివుడివే - ఇలా అనడం ద్వారా ఎవరి

కడుపు నిండదు. అయితే, పవిత్రముగా ఉన్నారు కావున వారికి గౌరవం ఉంటుంది, కానీ సద్గతినైతే ఇవ్వలేరు. సద్గతినిచ్చేవారు ఒక్కరే, వారినే సత్యాతి-సత్యమైన గురువు అని అంటారు. గురువులైతే అనేక రకాల వారు ఉన్నారు. నేర్పించే శిక్షకుడిని కూడా గురువు అని అంటారు. వీరు కూడా శిక్షకుడే. మాయతో యుద్ధం చేయడం నేర్పిస్తారు. పిల్లలైన మీకు త్రికాలదర్శీ స్థితి యొక్క జ్ఞానం ఉంది, దీని ద్వారా మీరు చక్రవర్తులుగా అవుతారు. సృష్టి చక్రము గురించి తెలిసినవారే చక్రవర్తి రాజులుగా అవుతారు. డ్రామా చక్రాన్ని తెలుసుకోవడమన్నా లేక కల్పవృక్షపు ఆదిమధ్యాంతాలను తెలుసుకోవడమన్నా, విషయం ఒక్కటే. చక్రము యొక్క గుర్తును చాలా శాస్త్రాలలో కూడా చూపించారు. ఫిలాసఫీ పుస్తకాలు వేరుగా ఉంటాయి. పుస్తకాలైతే అనేక రకాలవి ఉంటాయి. ఇక్కడ మీకు ఏ పుస్తకం యొక్క అవసరము లేదు. మీరు - తండ్రి ఏదైతే నేర్పిస్తారో దానిని అర్థం చేసుకోవాలి. తండ్రి ఆస్తి పైనైతే పిల్లలందరికీ హక్కు ఉంటుంది. కానీ స్వర్గములో అందరికీ ఒకే రకమైన ఆస్తి ఉండదు. ఎవరైతే తండ్రికి చెందినవారిగా అయ్యారో, రాజ్యము వారిదే. బాబా అని పిలిచినా, కొద్దిగా జ్ఞానాన్ని విన్నా, వారు హక్కుదారులుగా అయిపోతారు. కానీ నంబరువారుగా ఉంటారు. విశ్వమహారాజు ఎక్కడ, ప్రజలు, దాస-దాసీలు ఎక్కడ. ఈ మొత్తం రాజధాని అంతా స్థాపన అవుతోంది. తండ్రికి చెందినవారిగా అవ్వడం ద్వారా స్వర్గ వారసత్వము తప్పకుండా లభిస్తుంది. వారసత్వము తండ్రి నుండి లభిస్తుంది. ఇవి కొత్త విషయాలైన కారణముగా మనుష్యులు అర్థం చేసుకోరు. తండ్రి అర్థం చేయిస్తారు, సత్యయుగములో వికారాలు ఉండవు. మాయే లేనప్పుడు ఇక వికారాలు ఎక్కడి నుండి వస్తాయి? మాయా రాజ్యము ద్వాపరం నుండి ప్రారంభమవుతుంది. ఇవి రావణుడి 5 సంకెళ్ళు. అక్కడ ఇవేవీ ఉండవు. ఎక్కువ చర్చించకూడదు. ఆ ప్రపంచమే సంపూర్ణ నిర్వికారీ ప్రపంచము. ఇకపోతే పిల్లలు జన్మించడానికి, సింహాసనంపై కూర్చోవడానికి, మహళ్ళు మొదలైనవి నిర్మించడానికి ఏవైతే ఆచార-వ్యవహారాలు ఉంటాయో అవి తప్పకుండా మంచిగానే ఉంటాయి ఎందుకంటే అది స్వర్గము.

తండ్రి అర్థం చేయిస్తారు - పిల్లలూ, ఈ ఆత్మిక యాత్రలో మీరు నిరంతరం బుద్ధియోగాన్ని జోడించాలి. ఇది చాలా సహజము. భక్తి మార్గంలో కూడా ఉదయాన్నే లేస్తారు. జ్ఞాన మార్గంలో కూడా ఉదయాన్నే లేచి తండ్రిని స్మృతి చేయాలి, వేరే పుస్తకాలు మొదలైనవేవీ చదవకూడదు. కేవలం - నన్ను స్మృతి చేయండి అని తండ్రి అంటారు, ఎందుకంటే ఇప్పుడు చిన్నా-పెద్దా అందరి మృత్యువు ఎదురుగా నిలబడి ఉంది. మరణించే సమయంలో భగవంతుడిని స్మరించమని చెప్తారు. అంత్యకాలములో ఒకవేళ భగవంతుడిని స్మరించకపోతే స్వర్గములోకి వెళ్ళలేరు. కావున తండ్రి కూడా - మన్మనాభవ అని చెప్తారు. ఈ దేహాన్ని కూడా స్మృతి చేయకూడదు. ఆత్మనైన నేను పాత్రధారిని, శివబాబా సంతానాన్ని. ఇది నిరంతరం స్మృతిలో ఉండాలి. భగవంతుడిని స్మృతి చేయండి అని చిన్న పిల్లలకైతే చెప్పరు కదా. ఇక్కడైతే అందరికీ చెప్పాల్సి ఉంటుంది ఎందుకంటే అందరూ తండ్రి వద్దకు వెళ్ళాలి, తండ్రితోనే బుద్ధియోగాన్ని జోడించాలి. ఎవరితోనూ కొట్లాడకూడదు-గొడవపడకూడదు. ఇది చాలా నష్టదాయకము. ఎవరైనా ఏమైనా అంటే వినీ-విననట్లుగా వదిలేయాలి, కొట్లాట జరిగే విధంగా ఎదిరించకూడదు. ప్రతి విషయములో సహనశీలురుగా కూడా ఉండాలి. అలాగే తండ్రి, తండ్రి కూడా మరియు ధర్మరాజు కూడా అని అర్థం చేసుకోవాలి. ఏదైనా విషయం జరిగితే, మీరు తండ్రికి రిపోర్ట్ చేయండి. ఆ తర్వాత అది ధర్మరాజు వద్దకు ఎలాగూ చేరుకుంటుంది మరియు వారు శిక్షకు పాత్రులుగా అవుతారు. తండ్రి అంటారు, నేను సుఖాన్ని ఇస్తాను. దుఃఖాన్ని అనగా శిక్షలను ధర్మరాజు ఇస్తారు. నాకు శిక్షించే అధికారము లేదు. నాకు వినిపించండి, శిక్షలను ధర్మరాజు ఇస్తారు. బాబాకు వినిపించినట్లయితే తేలిక అయిపోతారు ఎందుకంటే ఎంతైనా వీరు కుడి భుజము. సద్గురువుకు నింద తీసుకొచ్చేవారు ఉన్నత పదవిని పొందలేరు. దోషము ఎవరిది అన్న తీర్పును ధర్మరాజే ఇస్తారు. వారి నుండి ఏమీ దాగదు. డ్రామానుసారంగా పొరపాటు చేసారు, కల్పపూర్వము కూడా చేసి ఉంటారు అని అంటారు. అలాగని దీని అర్థం పొరపాట్లు చేస్తూనే ఉండడం అని కాదు. మరి అటువంటప్పుడు పొరపాటు చేయనివారిగా ఎలా అవుతారు. పొరపాటు జరిగితే క్షమాపణను అడగవలసి ఉంటుంది. బెంగాల్ లో ఎవరికైనా కాలు తగిలితే వెంటనే క్షమించమని అడుగుతారు. ఇక్కడైతే ఒకరినొకరు తిట్టుకోవడం మొదలుపెడతారు. మ్యానర్స్ చాలా బాగుండాలి. తండ్రి ఎంతో నేర్పిస్తారు, కానీ అది అర్థం చేసుకోకపోతే వీరి రిజిస్టర్ బాగోలేదని అర్థం చేసుకోవడం జరుగుతుంది. నిందింపజేస్తూ ఉన్నట్లయితే పద-భ్రష్టులుగా అవుతారు. జన్మ-జన్మాంతరాల వికర్మల భారమైతే ఉండనే ఉంది. దానికి సంబంధించిన శిక్షలనైతే అనుభవించాల్సిందే. మళ్ళీ ఇక్కడ ఉంటూ ఒకవేళ వికర్మలు చేసినట్లయితే దానికి 100 రెట్ల శిక్షలు ఉంటాయి. శిక్షలనైతే అనుభవించాల్సిందే. తండ్రి కాశీలోని కత్తుల బావిలో దూకి బలి అయ్యే ఆచారము గురించి అర్థం చేయిస్తారు. అది భక్తి మార్గపు విషయము. ఇది జ్ఞాన మార్గపు విషయము. ఒకటేమో ఇంతకుముందు చేసిన వికర్మలు ఉన్నాయి, ఇంకొకటి ఈ సమయంలో ఏవైతే చేస్తారో దానికి దండన 100 రెట్లు అవుతుంది. చాలా కఠినమైన శిక్షలను అనుభవించాల్సి ఉంటుంది. తండ్రి అయితే ప్రతి

విషయాన్ని అర్థం చేయిస్తారు. ఏ పాపాలూ చేయకండి, నష్టోమోహులుగా అవ్వండి. ఇది ఎంత శ్రమతో కూడినది! ఈ మమ్మా-బాబాను స్మృతి చేయకూడదు. వీరిని స్మృతి చేయడం ద్వారా జమ అవ్వదు. వీరిలోకి శివబాబా వస్తారు కావున స్మృతి శివబాబాను చేయాలి. వీరిలో శివబాబా ఉన్నారు కావున వీరి స్మృతి ఉండాలి అని కాదు. అలా కాదు. శివబాబాను అక్కడ స్మృతి చేయాలి. శివబాబాను మరియు స్వీట్ హోమ్ ను స్మృతి చేయాలి. శివబాబా అక్కడ ఉంటారు, శివబాబా ఇక్కడకు వచ్చి వినిపిస్తారు, కానీ మేము స్మృతి వారిని అక్కడే చేయాలి, ఇక్కడ కాదు అని - జిన్ను భూతము వలె బుద్ధిలో గుర్తుంచుకోవాలి. బుద్ధి దూరముగా వెళ్ళాలి, ఇక్కడ ఉండకూడదు. ఈ శివబాబా అయితే వెళ్ళిపోతారు. శివబాబా వీరొక్కరిలోకే వస్తారు. మమ్మాలో వారిని చూడలేరు. వీరు బాబా రథమని మీకు తెలుసు కానీ వీరి ముఖాన్ని చూడకూడదు. బుద్ధి అక్కడ వేలాడుతూ ఉండాలి. బుద్ధి ఇక్కడ ఉన్నట్లయితే అంతటి ఆనందం కలుగదు. అప్పుడు అది యాత్ర అవ్వదు. మీ యాత్ర యొక్క హద్దు అక్కడ ఉంది. శివుడు వీరిలో ఉన్నారు కావున ఈ బాబానే చూస్తూ ఉండాలని కాదు. అలా చేస్తే పైకి వెళ్ళే అలవాటు తప్పిపోతుంది. తండ్రి అంటారు, నన్ను అక్కడ స్మృతి చేయండి, బుద్ధియోగాన్ని అక్కడ జోడించండి. కొందరు అవివేకులు - బాబానే కూర్చొని చూడాలి అని భావిస్తారు. అరే, బుద్ధిని స్వీట్ హోమ్ లో ఉంచాలి. శివబాబా అయితే ఎల్లప్పుడూ రథములో ఉండలేరు. ఇక్కడకు వచ్చి కేవలం సేవ చేస్తారు. రథము తీసుకొని సేవ చేసి మళ్ళీ దిగిపోతారు. ఎద్దుపై స్వారీ అనేది ఎల్లప్పుడూ జరగదు. కావున బుద్ధి అక్కడే ఉండాలి. తండ్రి వస్తారు, మురళి వినిపించి వెళ్ళిపోతారు. వీరి బుద్ధి కూడా అక్కడే ఉంటుంది. మార్గాన్ని సరిగ్గా పట్టుకోవాలి, లేకపోతే ఘుడియ-ఘుడియ పడిపోతారు. ఇంకా కొద్ది సమయమే ఉంది. వీరిలో శివబాబాయే లేకపోతే స్మృతి ఎందుకు చేస్తారు? మురళీనైతే వీరు కూడా వినిపించగలరు, వీరిలో ఒక్కోసారి ఉంటారు, ఒక్కోసారి ఉండరు. ఒక్కోసారి విశ్రాంతి తీసుకుంటారు. మీరు స్మృతి అక్కడ చేయండి.

అప్పుడప్పుడు బాబా ఆలోచిస్తారు - డ్రామానుసారంగా కల్పక్రితం ఈ రోజున ఏ మురళీనైతే వినిపించానో అదే వెళ్ళి వినిపిస్తాను. మీరు కూడా ఇలా అనవచ్చు - కల్పక్రితం తండ్రి నుండి ఎంతైతే వారసత్వాన్ని తీసుకున్నానో, అంతే తీసుకుంటాను అని. శివబాబా పేరు తప్పకుండా తీసుకోవాలి. కానీ అలా చేయడం ఎవరికీ రాదు. తండ్రి తప్పకుండా గుర్తుకొస్తారు. తండ్రి పరిచయాన్నే ఇవ్వాలి. అంతేకానీ కూర్చొని కేవలం ఇతడినే చూస్తూండడం కాదు. శివబాబాను స్మృతి చేయండి, లేదంటే పాపాలు జరుగుతాయి అని - బాబా అర్థం చేయించారు. నిరంతరం తండ్రిని స్మృతి చేయాలి. లేదంటే వికర్మలు వినాశనమవ్వవు. ఇది చాలా పెద్ద గమ్యము, అంత సులువైన విషయమేమీ కాదు. భోజనం చేసేటప్పుడు ముందుగా స్మృతి చేసి, ఇక ఆ తర్వాత స్మృతి చేయకుండా మామూలుగానే భోజనం తినేయడం కాదు. అలా కాదు, భోజనం చేసే సమయమంతా స్మృతి చేయాల్సి ఉంటుంది. ఇందులో శ్రమ ఉంది. ఉన్నత పదవి ఊరికే ఏమైనా లభిస్తుందా. అందుకే కదా, కోట్లాదిమందిలో 8 రత్నాలే పాస్ అవుతారు. గమ్యం చాలా గొప్పది. విశ్వాధిపతులుగా అవ్వాలి, ఇది ఎవరి బుద్ధిలోనూ ఉండదు. వీరి బుద్ధిలో కూడా ఉండేది కాదు. 84 జన్మలు ఎవరికి లభిస్తాయి అని ఇప్పుడు ఆలోచించడం జరుగుతుంది. తప్పకుండా ఎవరైతే మొదట వస్తారో వారికే. వారే లక్ష్మీ-నారాయణులు. ఇవన్నీ విచార సాగర మథనము చేయాల్సిన విషయాలు. తండ్రి అర్థం చేయిస్తారు - చేతులు పని వైపు, హృదయం ప్రియుని వైపు ఉండాలి. వ్యాపారాలు మొదలైనవాటిలో ఉన్నా కానీ నిరంతరం తండ్రిని స్మృతి చేస్తూ ఉండండి. ఇది యాత్ర. మీరు ఆ తీర్థ యాత్రలకు వెళ్ళి తిరిగి రావాల్సిన పని లేదు. తీర్థ యాత్రలకు ఎంతోమంది మనుష్యులు వెళ్తారు, ఇప్పుడైతే అక్కడ కూడా అశుద్ధముగా అయిపోయింది. లేదంటే తీర్థ స్థానాలలో ఎప్పుడూ వేశ్యాలయాలు ఉండవు. ఇప్పుడు ఎంత భ్రష్టాచారముంది. ఒక నాథుడనేవారు ఎవరూ లేరు. వెంటనే తిట్టుకోవడం మొదలుపెడతారు. ఈ రోజు చీఫ్ మినిస్టర్ గా ఉంటారు, రేపు వారిని కూడా దించేస్తారు. మాయకు బానిసగా అయిపోతారు. ధనం పోగు చేసుకుంటారు, ఇళ్ళు నిర్మించుకుంటారు, ధనం వెనుక పడి దొంగతనాలు చేయడం మొదలుపెడతారు. మీరు ఇప్పుడు స్వర్గములోకి వెళ్ళేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అదే గుర్తుకు రావాలి. ధారణ కూడా జరగాలి. మురళీని రాసుకొని మళ్ళీ రివైజ్ చేసుకోవాలి. తీరిక సమయమైతే అయితే ఎంతో ఉంటుంది. రాత్రివేళలో ఎంత తీరిక సమయం ఉంటుంది. రాత్రివేళ మేల్కొన్నట్లయితే అది అలవాటైపోతుంది. ఎవరైతే సత్యాతి-సత్యముగా బాబాను స్మృతి చేసేవారుంటారో వారి కనులు వాటంతటవే తెరుచుకుంటాయి. రాత్రివేళలో ఎలా మెలుకువ వస్తుంది అంటూ బాబా తమ అనుభవాన్ని వినిపిస్తారు. ఈ రోజుల్లోనైతే నిద్ర పట్టడం కోసమని ఎంతో పురుషార్థం చేస్తారు. స్థూలమైన పనులు చేయడం ద్వారా కూడా శరీరానికి అలసట కలుగుతుంది. బాబా రథం కూడా చూడండి, ఎంత పాతది. ఆలోచించండి, తండ్రి పతిత ప్రపంచములోకి వచ్చి ఎంతగా శ్రమిస్తారు! భక్తి మార్గంలో కూడా శ్రమించారు, ఇప్పుడు కూడా శ్రమిస్తున్నారు. శరీరం కూడా పతితమైనదే, ప్రపంచం కూడా పతితమైనదే. బాబా అంటారు, నేను అర్ధకల్పము ఎంతో విశ్రాంతి తీసుకుంటాను, ఏమీ ఆలోచించాల్సిన అవసరం ఉండదు. భక్తి మార్గంలో

ఎంతో ఆలోచించాల్సి ఉంటుంది, అందుకే తండ్రిని దయార్ద్ర హృదయుడు అని మహిమ చేస్తారు. జ్ఞాన సాగరుడు, దయా సాగరుడు, ఎంత మహిమ చేస్తారు. ఆ తండ్రియే ఇప్పుడు మనల్ని చదివిస్తున్నారు, ఇంకెవ్వరూ చదివించలేరు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఎవ్వరినీ ఎదిరించకూడదు, ఎవరైనా ఏదైనా అంటే వినీ-విననట్లుగా ఉండాలి. సహనశీలురుగా అవ్వాలి. సద్గురువును నిందింపజేయకూడదు.

2. మీ రిజిస్టరును పాడవ్వనివ్వకూడదు. ఏదైనా పొరపాటు జరిగితే తండ్రికి వినిపించి క్షమాపణ అడగాలి. అక్కడ (పైన) స్మృతి చేసే అలవాటు చేసుకోవాలి.

వరదానము:- సైలెన్స్ శక్తి ద్వారా జమ ఖాతాను పెంచుకునే శ్రేష్ఠ పదవికి అధికారీ భవ

ఏ విధంగా వర్తమాన సమయములో సైన్స్ శక్తి యొక్క ప్రభావము ఎంతగానో ఉంది, అల్పకాలికమైన ప్రాప్తిని కలిగిస్తుంది, అదే విధంగా సైలెన్స్ శక్తి ద్వారా జమ ఖాతాను పెంచుకోండి. తండ్రి యొక్క దివ్య దృష్టి ద్వారా స్వయములో శక్తిని జమ చేసుకోండి, అప్పుడు జమ చేసుకున్నదానిని అవసరమైన సమయములో ఇతరులకు ఇవ్వగలుగుతారు. ఎవరైతే దృష్టి మహత్యాన్ని తెలుసుకుని సైలెన్స్ శక్తిని జమ చేసుకుంటారో, వారే శ్రేష్ఠ పదవికి అధికారులుగా అవుతారు. వారి ముఖము నుండి సంతోషముతో కూడిన ఆత్మిక మెరుపు కనిపిస్తుంది.

స్లోగన్:- అటెన్షన్ అనేది న్యాచురల్ గా (దానంతటదే) ఉన్నట్లయితే ఏ రకమైన టెన్షన్ రాదు.